మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 20 | ఆగస్టు | 2023 | పేజీలు : 7

## అభివృద్ధి పనులను ప్రారంభించిన బండి సంజయ్



7 లో



# పెద్దపల్లి గ్యాంగ్ రేప్

# 'దిశ' కంటే దారుణం

- నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని బాధిత బాలిక చెప్పినా చర్యలేవి?
- సూసైడ్ పేరుతో కేసును నీరుగార్చే కుట్ర
- సిఎంఒ, మంత్రి నుండి వస్తున్న ఒత్తిళ్లతో పోలీసులు పనిచేయలేకపోతున్నారు
- కనీస మానవత్వం లేకుండా కేసును నీరుగారుస్తారా?
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే
- దోషులను కఠినంగా శిక్షించేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ దిశ ఘటన కంటే దారుణమైందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. మైనర్ బాలికను దారుణంగా మానభంగం చేసినప్పటికీ కనీస మానవత్వం లేకుండా కేసును నీరుగార్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. తనను నలుగురు యువకులు గ్యాంగ్ రేప్ చేశారని స్వయంగా ఆ బాలిక చెప్పిన ఆడియో బయటకు వచ్చినా పట్టించుకోని పోలీసులు.. అమ్మాయి సూసైడ్ చేసుకుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సిఎంఓ నుండి వచ్చిన సంకేతాలు, మంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించేదాకా ఈ కేసును వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శనివారం బండి కరీంనగర్‌లోని ఆయన కార్యాయ లంలో మీడియాతో మాట్లాడుతూ పొట్ట చేతపట్టుకు ని పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట శివపార్వతి నగర్‌కు మధ్య ప్రదేశ్ నుంచి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి చంపితే, కేసును సూసైడ్ గా చెబుతూ నీరుగార్చే కుట్ర జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం వాటిని సర్వసాధారణంగా భావిస్తోందని వ్యాఖ్యానించారు. ఆ మైనర్ బాలిక సూసైడ్ చేసుకుందని చెబుతున్న పోలీసులు, అసలా అమ్మాయి ఎందుకు సూసైడ్ చేసుకుంది? దీనికి కారణమెవరు? అన్న విషయమై ఎందుకు విచారణ జరపడం లేదని, విచారణ జరిపితే ఈ విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదని సంజయ్ ప్రశ్నించారు. తనను నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని

మిగతా 2లో..

---

## ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలి

### కరీంనగర్ కలెక్టర్ బి. గోపి

7 లో



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లాలో 3అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో 5కే రన్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ,ఆగష్టు 19(మనం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో ఓటరు అవగాహన 5కే రన్ లో జిల్లా కలెక్టర్

మిగతా 2లో..



## పెద్దపల్లి గ్యాంగ్ రేప్

# ‘దిశ’ కంటే దారుణం

మొదటి పేజీ తరువాయి..

స్వయంగా ఆ మైనర్ బాలిక చెప్పిన ఆడియో బయటకు వచ్చినప్పటికీ, దీనిని ఎందుకు కప్పిపుచ్చాలనుకుంటున్నారన్నారు. గ్యాంగ్ రేప్ నిందితుల తరపున ఓ రియల్టర్ కేసును మాఫీ చేయించేం దుకు కుట్ర చేస్తున్నాడని, అందులో భాగంగానే సీఎంఓ నుండి వచ్చిన సంకేతాలతో పాటు హోంమంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతోనే పోలీసులు కేసును మాఫీ చేస్తున్నారని ఆరోపించారు. అమాయక మైనర్ బాలికపై అత్యాచారం జరిగితే ఆ కేసును నీరుగార్చాలని చూస్తే పుట్టగతు లుండవని, పాపం తగులుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం బరితెగించి వ్యవహరిస్తోందని, కేసును మూసివేసేందుకు మైనర్ బాలిక తల్లిదండ్రులను భయపెట్టి రేప్ జరగలేదని, సూసైడ్ జరిగిందని చెప్పించినా ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలి పెట్టే ప్రసక్తే లేదని, ఎంత మందిని మేనేజ్ చేసినా వాస్తవాలు బయటకు రాక తప్పదని, ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ సీఎం దృష్టికి తీసుకె ళ్లి, దోషులను శిక్షించేదాకా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన వ్యా ఖ్యానించారు. నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న పోలీసులను పనిచేయనీకుండా సిఎంఓ నుండి ఒత్తిళ్లు వస్తున్నాయని, తెలంగాణలో హిందూ అమ్మాయి లను చంపినా, రేప్ చేసినా పట్టించుకోవడం లేదని, మతంతో సంబం ధం లేకుండా మానవత్వంతో ఆలోచించలేరా? ఈ కేసు వెనుక పెద్ద రియల్టర్ తోపాటు ఓ మంత్రి జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులను అరెస్ట్ చేయడంతోపాటు దీనివెనుక ఉన్న కుట్రదారులను శిక్షించాలని సంజయ్ డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఓటరూ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 1ఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజున ఎన్ని సమస్యలు ఉన్నప్పటికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగంచుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు సక్రమంగా వినియోగంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం నియోజక






వర్గం పరిధిలో మున్సిపల్ కార్యాలయం నుంచి లాల్ బహదూర్ స్టేడియం వరకు ఓటరు అవగాహన ర్యాలీ 5కే రన్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ ఆధ్వర్యంలో ఓటర్లు, యువత, వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమానాయక్ ఆధ్వర్యంలో యువత వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఓటర్ అవగాహన 5కే రన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తహాసీల్దార్లు, ఎంపిడీఓలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్, ఆగష్టు 19(మనం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలో మండల ఫోటోఅండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని నెహ్రూ కూడలి వద్ద నిర్వహించిన వేడుకలను ఫోటో,వీడియోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు తాల్లపల్లి మనోజ్‌గౌడ్ హాజరై కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను, చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకునేందుకు అద్దం పట్టేదిగా ఫోటోగ్రఫీ ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు. ఫోటోగ్రఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని, నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫోటోఅండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శ్రీధర్మశాస్త్ర గోషాలకి రెండు తర్పలిన్ కవర్లను అందజేశారు. తర్పలిన్ అందజేసినందుకు గోశాల సేవకులు బండారి సూర్య, నూక రామదాసులు మనోజ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఫోటో,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు ఎల్లే రాజు, ప్రధాన కార్యదర్శి బోయిని వినోద్, కోశాధికారి తిరుపతి, కుర్మా రమేష్‌బాబు, బిట్ల రమేష్, గంధం రాజేష్, రహీం, శివ, అజయ్‌లతో పాటు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో

# సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం



వేములవాడ టౌన్, ఆగస్ట్ 19 (మనం న్యూస్): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకుని, చిత్రాలుగా అందించడంలో ఫోటో గ్రాఫర్ల నైపుణ్యం గొప్పదన్నారు. చిన్నతనం నుండి ఎన్నో మధురమైన అనుభూతులను ఫోటోలు రూపంలో అందిస్తున్న ఫోటో గ్రాఫర్లను పపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ సభ్యులు, ఫోటో గ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షుడు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటో గ్రాఫర్లను గుర్తించి, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడులేవని, ఆరోజుల్లో ఫోటోగ్రాఫరును ఒక కుటుంబసభ్యునిగా గుర్తించేవారన్నారు. ఇప్పుడున్న టెక్నాలజీతో అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోనులతో ఫోటోలు దిగుతున్నారని, దాంతో ఫోటో గ్రాఫర్ల జీవన విధానం మారిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, తాడికొండ వెంకటస్వామి, మహమ్మద్ అబ్దుల్ జానీ,చల్లా లక్ష్మణ్, మ్యాన భూమయ్య, మ్యాన శ్రీనివాస్ లను ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటో గ్రాఫర్లతో పాటు ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్,పాత సంతోష్, పొలాస రాజేందర్,చల్లా సత్తయ్య, కొప్పుల హనుమాన్, గొండ ప్రసాద్, నక్క వేణు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




## ఎంపిపి కొత్త వినీత

చిగురుమామిడి, ఆగస్టు 19 (మనం న్యూస్): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓట్ ఫర్ షూర్ అనే నివాదంతో శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ నుండి 5కె రన్ కార్యక్రమాన్ని తహసీల్ధార్ నరేందర్, ఎస్సై సామల రాజేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి సూపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్, ఆర్ఐలు పూదరి రాజు, శైలజ, పంచాయతీ కార్యదర్శులు యువతీ, యువకులు, మహిళలు, వివిధ సంబంధిత శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డలకు ఓ వరం కళ్యాణలక్ష్మి పథకం

## మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి



తిమ్మాపూర్, ఆగస్టు 19 (మనం న్యూస్): పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కావొద్దనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టడం ఓ వరం లాంటిదని మాన కొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ తెలిపారు. బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కు లను ఎమ్మెల్యే రసమయి బాలకి షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వాల హయాం లో ఆడబిడ్డల పెళ్లికి నయా పైసా సాయం చేసేవారు కాదని, కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ సీఎం అయ్యాక పేదింటి ఆడబిడ్డల పెళ్లికి రూ.ఒక లక్ష 116రూపాయలు అందించి ఇంటికి పెద్ద దిక్కుగా మారారన్నారు. బీసీ బంధు పథకం ద్వారా కులవృత్తులు చేసుకుని జీవనం సాగించే వారికి లక్ష సాయం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు చేస్తున్నారని, మూడవ సారి కూడా కేసీఆర్ సీఎం గా హ్యాట్రిక్ కొట్టబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అన్నదానం

జమ్మికుంట ఆగస్టు19( మనం న్యూస్)జమ్మికుంట పట్టణంలోని ఫోటో గ్రాఫర్ల ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక బొమ్మల గుడి శివాలయంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆ.ఓవెంకన్న, రచ్చ గణేష్, ముఖ్య సలహాదారులు శివన్న, మయూరి శ్రీధర్ అధ్యక్షులు చిన్నింటి నాగేందర్, ఉపాధ్యక్షులు మెగా అజర్, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి,కార్యదర్శి మోరే జాన్ సభ్యులు శ్రీరాములు, విగ్నేష్, రాజేందర్, నిఖిల్, కుమార్, రజనీకాంత్, ఉపేందర్, విజయ్ ఇతర ఫోటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



లక్షెట్టిపేట్, ఆగస్టు 19(మనం న్యూస్): పట్టణంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ లక్ష్మణ్ పాల్గొని ఫోటోగ్రాఫర్ల తో కలసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ ఆధునిక కాలంలో మానవ జీవితంలో ఫోటో గ్రఫీకి విడదీయలేని బంధం ఉందన్నారు. వెయ్యి మాటలు చెప్పలేని భావాలను ఒక్క ఫోటోతో చెప్పవచ్చని, అలాంటి అద్భుత కళ ఫోటోగ్రఫీ అని కొనియాడారు.ఫోటోగ్రాఫర్స్ తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పురోభివృద్ధి సాధించాలన్నారు.అనంతరం రిటైర్డు సీనియర్ ఫోటో గ్రాఫర్ మామిడి రవి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పు శ్రీనివాస్,ఫోటో గ్రాఫర్స్ భాను, మధుచారి,కుడెల్లి వరుణ్ ప్రవీణ్,అనిల్ ,వినిత్,బిమేష్,, కమల్,వెంకటేష్, శ్రీను,రాంబాబు,కిరణ్,తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గద్దర్ సంస్మరణ సభ

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 19 (మనం న్యూస్): ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభను ఆదివారం హుజు రాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహిం చనున్నట్లు భారత్ బచావో సంస్థ నాయకులు పొడిశెట్టి వెంకటరాజం, భీమోజు సదానందంలు తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ ద శాబ్దాలుగా అణిచివేత, అన్యాయాలు, అవమానాలకు గురవుతోన్న ప్రజల పక్షాన నిలిచి, తన పాటలతో ధిక్కార స్వరాన్ని వినిపించిన గద్దర్ మరణం ఉభయ తెలుగు రాష్ట్రాలనే కాకుండా యావత్ భారత ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఆట-పాట-మాట సబ్బండ వర్గాల ప్రజలను చైతన్య పరిచి ఉరకలెత్తించిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు రాష్ట్ర సాకారంలో గద్దర్ పాత్ర కీలకమని చెప్పారు. గద్దర్ సంస్మరణ సభలో ఇటీవల మృతి చెందిన పత్రికా సంపాదకులు జహీరుద్దీన్ అలీఖాన్‌ను కూడా స్మరించుకోనున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రజాగాయకులు, అరుణోదయ విమలక్క, భారత్ బచావో జాతీయ నాయకులు గాదె ఇన్నయ్యలు హాజరుకానున్నట్లు తెలిపారు.

## గాంధీ చిత్రానికి అద్భుత స్పందన




సిరిసిల్ల, ఆగస్టు 19 (మనం న్యూస్): విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించేందుకు, గాంధీ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తోన్న గాంధీ చలన చిత్రానికి విశేష స్పందన వస్తోంది. జిల్లాలోని 8వేల963 మంది విద్యార్థులు ఇప్పటి వరకు థియేటర్ లలో వీక్షించారు. ఈ చిత్రాన్ని ఈనెల 14 నుంచి ఉచితంగా ప్రదర్శిస్తుండగా, తొలి రోజు వెయ్యి767 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వీక్షించారు. 15న స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని చిత్ర ప్రదర్శనకు విరామం ఇచ్చారు. 16న చిత్ర ప్రదర్శనను తిరిగి ప్రారంభించగా 1864 మంది, 17న 2019 మంది, 18న 1,931 మంది, శనివారం 1,382 మంది విద్యార్థిని, విద్యార్థులు చిత్రాన్ని వీక్షించారు. జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం విద్యార్థులతో కలిసి నటరాజ్ థియేటర్‌లో చిత్రాన్ని వీక్షించారు. కాగా ఈ చిత్రాన్ని ఈ నెల 24 వరకు జిల్లాలోని అన్ని థియేటర్ లలో ఉచితంగా ప్రదర్శించనున్నారు.

## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 19 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ 69వ పుట్టినరోజు వేడుకలు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోలుమల్ల సదానందం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి దామర సత్యం మాట్లాడుతూ రంగారెడ్డి జడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా కాసాని జ్ఞానేశ్వర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పార్టీ పూర్వ వైభవం కోసం ముందుకు సాగుతున్నారన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తుంగ బాబు, ఎస్సీ సెల్ పార్లమెంటు కార్యవర్గ సభ్యులు పోతుల రాజేష్, మెరుగు శ్రీనివాస్ సాగర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల ప్రతిభ గురించి శ్రద్ధ పెట్టాలి

## డీ ఈ ఓ యాదయ్య



లక్షెట్టిపేట్, ఆగస్టు 19,(మనం న్యూస్ ):తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో ప్రతిభ గురించి శ్రద్ధ పెట్టాలని జిల్లా విద్యాధికారి యాద య్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై మక్కువతో చదువుకోవాలన్నా రు. విద్యాభివృద్ధికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఉపా ధ్యాయుల నుండి బోధన విషయాలను సేకరించి తగు సలహాలు అందించారు. ముఖ్యంగా మన రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన ఊరు- మనబడి కార్యక్రమం ద్వారా వచ్చిన విధులు వాటి నిర్వహణ, నాణ్యతను పరిశీలించాలని తల్లిదండ్రులు ప్రత్యేకంగా జిల్లా విద్యాధికారిని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఇంటి దగ్గర పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయా? లేవా? అని పరిశీలిం చారు. అలాగే విద్యార్థినులకు ఇంటి దగ్గర కూడా చదువుకోవడాని కిఅన్ని సదుపాయాలు తల్లిదండ్రులు కల్పించాలన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి చక్కగా చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య సూచించారు. విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలు ఉన్న తక్షణమే పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు యశోదరకి సమాచారం అందించాలని తెలిపారు. ప్రతిరోజు రెగ్యులర్ గా వచ్చిన పిల్లలకు ఎంఈఓ రవీం దర్ సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానో పాధ్యాయురాలు, ఎంఈఓ రవీందర్, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియంలోవిద్యార్థులకు మాక్ పోలింగ్

జమ్మికుంట అగస్టు19( మనం న్యూస్): న్యూ మిలీనియం ప్లే స్కూల్లో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు.ఓటు హక్కును వినియోగించేందుకు విద్యార్థులు బారులు తీరారు. ఓటర్ల జాబితా చూసి ఎన్నికల అధికారులు ఓట్లు వేయించారు. బ్యాలెట్ పేపర్ పై ఓటు వేయడంతో ప్రక్రియ ముగిసింది. ఇదంతా న్యూ మిలీనియం ప్లే స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్ కోసం ఏర్పాటుచేసిన ప్రక్రియ అని పాఠశాల ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి తెలిపారు. శనివారం విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి ఓటు వేసే విధానం ప్రతి ఒక్కటి పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పడం జరిగిందని వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది ఎన్నికల కాలమని విద్యార్థులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి దొంగ ఓట్లు ఎలా వేయకూడదు అనే అంశాలపై వారికి ప్రాక్టికల్ గా మాక్ ఎన్నికలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈవీఎంల పనితీరు బ్యాలెట్ పత్రాల పనితీరుపై పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ మాక్ పోలింగ్ ఎన్నికల లక్ష్యమని వారు అన్నారు. న్యూ మిలీనియం ప్లే స్కూల్లో ప్రతి శనివారం విద్యార్థులకు నిర్వహించే కల్చరల్ యాక్టివిటీలో




భాగంగా శనివారం నాడు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ రోడ్లకు రూ.13 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



వేములవాడ టౌన్, ఆగస్టు 19 (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గంలో పంచాయితీ రాజ్ రోడ్లకు 13 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్, సహకరించిన మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల ద్వారా మేడిపల్లి మండలం పోరుమల్ల నుండి అయోధ్య వరకు రోడ్డు నిర్మాణానికి, అదే విధంగా కథలాపూర్ మండలం దూలూరు నుండి పోసానిపేట వరకు, కోనరావుపేట మండలం మామిడిపల్లి నుండి చందుర్తి మండలం ఏనుగల్ వరకు మూడు కోట్ల రూపాయల చొప్పున మొత్తం తొమ్మిది కోట్ల రూపాయల నిధులు, కథలాపూర్ మండలం భూషన్‌రావుపేట నుండి ఆత్మకూరు వరకు, కథలాపూర్ మండలం చింతకుంట నుండి కథలాపూర్ వరకు రెండు కోట్ల రూపాయల నిధుల చొప్పున రోడ్ల నిర్మాణాల కోసం వెచ్చించనున్నట్లు రమేష్ బాబు వివరించారు.

## కమీషనర్‌కు వినతిపత్రం అందజేత



జమ్మికుంట ఆగస్టు19( మనం న్యూస్ ):జమ్మికుంట మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ కు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి మమ్మల్ని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకుల తో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది రాజేందర్, ఎ సారయ్య, రాజు, సంపత్, ఓ సదశివారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో పేరెంట్స్ సమావేశం



వీణవంక-ఆగష్టు19 (మనంన్యూస్): మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినీల తల్లిదండ్రులతో పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం సాధించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలను ,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు విశదీకరించారు.అనంతరం విద్యార్థి నీలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 రోజులుగా కొనసాగుతోన్న అల్పాహార వితరణ

కరీంనగర్, ఆగస్టు 19 (మనం న్యూస్):లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధానాసుపత్రి ఆవరణలో కొనసాగుతోన్న అల్పాహార వితరణ కార్యక్రమం శనివారంతో యాభై రోజులకు చేరుకుంది. 2023-24 లయనిస్టిక్ ఇయర్‌లో 365 రోజుల పాటు ప్రధాన ఆసుపత్రి ఆవరణలో ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు 200 మంది పేదలకు అల్పాహారాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా జులై నెల 1 వ తేదీ నుంచి ప్రారంభమై నేటికి 50 రోజులు దిగ్విజయంగా పూర్తి అవుతున్న సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు పాల్గొని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. శాతవాహన లయన్స్ క్లబ్ సీనియర్ లయన్ మేచినేని సత్యనారాయణ రావు సౌజన్యంతో నేడు 200 మంది అవసరార్థులకు అల్పాహార వితరణ చేశారు. ఆహార వితరణ విభాగ ముఖ్య సమన్వయకర్త లయన్ కృష్ణకిషోర్ నేతృత్వంలో జిల్లా అదనపు కార్యదర్శి కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు శేఖర్ రావు, కార్యదర్శి డాక్టర్ లక్ష్మారెడ్డి, కోశాధికారి సత్యం, పూర్వ జెడ్సి సత్యనారాయణ రావు, కిషన్, రవిందర్ తదితరులు పాల్గొని అల్పాహారాన్ని పంపిణి చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన కరీంనగర్ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ఆకలిని తరిమి కడుపు నింపే ఈ మహాయజ్ఞంలో తాము కూడా పలువురిని చైతన్యవంతం చేసి ఉత్తమ సేవ కొనసాగేలా ప్రయత్నాలు చేస్తామన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టిన హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో తమ పుట్టిన రోజు, వివాహమహోత్సవం, పిల్లల బర్త్ డే రోజుల్లో అల్పాహారాన్ని అందించడానికి ముందుకురావాలని కృష్ణ కిషోర్ విజ్ఞప్తి చేశారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

### కండువా కప్పి, ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఆగస్ట 19, (మనం న్యూస్): వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో యువకులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వల్ల కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేకతను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపైన ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు ద్వారా మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తు పైన వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ప్రతి పేదవాడిని ఆదుకోవడం జరుగుతుందని, ఈ టీఆర్ఎస్ ప్రభుత్వ వల్ల ఏ పేదవాడు కూడా బతకలేని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బొజ్జ భారతి, చిలుక రమేష్



తుమ్ మధు, కనికరపు రాకేష్, ఎర్రం రాజు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్ పల్లపు రాజేందర్, దండుగుల తిరుపతి, నాగుల రాము గౌడ్, తోట లహరి, కురిక్యాల శ్రీనివాస్, ఆగయ్య, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్, తదితరులు ఉన్నారు.

# నిర్దేశిత సమయంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయాలి

**ప్రతిరోజూ10ధరణి దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యం**

**గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల ధృవీకరణ పూర్తిచేయాలి**

**ప్రభుత్వ ఉత్తర్వు59కింద రుసుము వసూలుకు చర్యలు**

**ఇంటిపట్టాల లబ్దిదారుల ఎంపిక వారం రోజుల్లో పూర్తిచేయాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ,ఆగష్టు 19(మనం ప్రతినిధి): నిర్దేశిత సమయంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ, ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వు 59కింద రుసుము వసూలు, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద పెద్దపల్లి జిల్లాలో 32వేల290 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి



వరకు 22వేల దరఖాస్తుల ధృవీకరణ పూర్తయిందని, పెండింగ్ దరఖాస్తుల ధృవీకరణ 4రోజులలో పూర్తి చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వు 59కింద లబ్దిదారులు, ఆర్.సి.సి. ఇండ్లు ఉన్నవారిని మినహాయించి లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 మొదటి దశ కింద రుసుము వసూలు ప్రక్రియ ప్రణాళిక బద్దంగా చేపట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన రుసుము తప్పనిసరిగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య రెండవ దశ కింద జిల్లాలో 840దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటివరకు 302 దరఖాస్తులు ఆమోదించామని, 379 దరఖాస్తులు తిరస్కరించామని, పెండింగ్‌లో ఉన్న 159దరఖాస్తులు ధృవీకరణ ప్రక్రియ నాలుగు రోజులలో బుధవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని, ప్రతిరోజు మండల స్థాయిలో 10ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పేదలకు పంపిణి కోసం 11ఎకరాలలో 442 ఇంటి పట్టాలను సిద్ధం చేశామని, ఇప్పటి వరకు 132మంది లబ్దిదారులకు ఇంటి పట్టాల పంపిణీ పూర్తి చేసామని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 310 ఇంటి పట్టాల పంపిణీ కోసం ఇప్పటి వరకు దాదాపు 100మంది లబ్దిదారులను ఎంపిక చేశామని, మిగిలిన లబ్దిదారులను వారం రోజులలో ఎంపిక చేసి పట్టాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమానాయక్, తహసీల్దార్‌లు, కలెక్టరేట్ ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ హెల్త్ మిషన్ వర్కర్స్ దీక్షకు

# కాంగ్రెస్ నాయకుల మద్దతు




కరీంనగర్ కలెక్టరేట్, ఆగష్టు 19 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ హెల్త్ మిషన్ వర్కర్స్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కార్యదర్శి రొల్ల సతీశ్, నగర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బుర్ర నాగరాజు గౌడ్, నాయకులు పొన్నం మధు, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మల్లికా ర్జున్, శివ ప్రసాద్, శ్రావణ్‌లు ఇతర నాయకులతో కలిసి శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్యాల సుజిత్ కుమార్ మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండదని, అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని హామీనిచ్చిన కెసిఆర్ మాట తప్పారన్నారు. అదే విధంగా 2018 ఎన్నికల్లోనూ అదే విషయాన్ని చెప్పి మోసం చేశారని, పలుమార్లు అసెంబ్లీలో ప్రకటించి మభ్యపెట్టారని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను పక్కనబెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ రంగాలకు తొత్తుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ నాయకుల పాపం పండిందని, రాబోయే ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పి, కేంద్రంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపనున్నారన్నారు. త్వరలోనే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోతుందని, వచ్చిన వెంటనే నేషనల్ హెల్త్ మిషన్ ని బలోపేతం చేసే చర్యలు చేపడుతుందని వ్యాఖ్యానించారు.

## శ్రీ చైతన్య కళాశాలలో పరిచయ్, ఫ్రెషర్స్ పార్టీ

తిమ్మాపూర్, ఆగస్టు 19 (మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సి.ఎస్.ఇ., ఇ.ఇ.ఇ ఇంజనీరింగ్ విద్యార్థుల స్వాగత,పరిచయ్-2కె23, ఫ్రెషర్స్ పార్టీలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడు తూ మీరు ఈ నాలుగు సంవత్సరాలు క్రమం తప్ప కుండా కళాశాలకు వచ్చి క్రమశిక్షణతో అధ్యాపకుల విద్యాబోధనను విని, వారి సూచనలు, సలహాలను పాటించినట్లయితే ఉత్తీర్ణతతో పాటు ప్రాంగణ నియా మకాలు కూడా పొందవచ్చునని తెలిపారు. అనంతరం శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి మాట్లాడుతూఅకాడమిక్స్ లో సాంకేతిక నైపు ణ్యాలు, వ్యక్తిగత లక్షణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. ఖాజా



జియావుద్దీన్, ఇ.ఇ.ఇ విభాగాధిపతి పి ఓదేలు యా దవ్, పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇన్చార్జి గొంటి రమేష్ తో పాటు వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**'మనం' కథనానికి స్పందన**

## రోడ్డుపై గుంతను పూడ్చివేయించిన అధికారులు




చిగురుమామిడి, ఆగస్టు 19 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రోడ్డుపై ప్రమాదకరంగా పరిణమించిన గుంత గురించి 'నడి రోడ్డుపై డ్రైనేజీ గుంత.. పొంచి ఉన్న ప్రమాదం' పేరిట 'మనం' ప్రచురించిన కథనానికి అధికారుల నుంచి స్పందన వచ్చింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా పరిణమించిన డ్రైనేజీ గుంత వల్ల ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలపై 'మనం' ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. దీనికి ఎట్టకేలకు స్పందించిన గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బందిని పురమాయించి శనివారం ఆ గుంతను పూడ్చివేయించారు. ఈ సందర్భంగా తాము పడుతోన్న ఇబ్బందులను వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'మనం'కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



# ముస్లీం మహిళలకు రూ.లక్ష రుణాల పంపిణీ



ఇల్లంతకుంట, ఆగస్టు 19 ( మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ శాఖ ద్వారా ముస్లీం మహిళలకు అందిస్తోన్న లక్ష రూపాయల వంద శాతం సబ్సిడీ రుణాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన సమీమ్‌బేగం, నూరొద్దీన్, రేపాక గ్రామానికి చెందిన ఖుర్షీదాబేగంలకు లక్ష రూపాయల చొప్పున రుణాల ప్రొసీడింగ్ కాపీలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణా రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ సిద్దం వేణు, జాయింట్ కలెక్టర్ ఖీమ్లా నాయక్‌ల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పోరేషన్ ఆఫీసర్ సర్వర్ పాషా, ఇల్లంతకుంట మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సాధుల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్య శిబిరం

ఇల్లందకుంట, ఆగస్టు 19 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఇల్లందకుంట కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, కనగర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు శనివారం శ్రీరాములపల్లి కెజిబివి పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి తులసీదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 256 మంది విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ ఖుదీషియా మాట్లాడుతూ మానసిక రుగ్మతలు, సీజన్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ రమాదేవి, ఆర్‌బిఎస్‌కె డాక్టర్ మొగిలి, అఖిల, శ్యామల, మోహన్ రెడ్డి, ఫార్మాసిస్టు స్వప్న, హెడ్ నర్సులు ప్రమీల, స్వప్న, సూపర్ వైజర్ అనిత, ఉపాధ్యాయులు ఆశ, రాణి, వైద్య సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 21న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



సిరిసిల్ల అర్బన్,ఆగస్టు 19( మనంన్యూస్) ఈ నెల 21న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్‌లు అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లావ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం కోసం జిల్లావ్యాప్తంగా సమరభేరి యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చెప్పే రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ అన్ని మండలలాల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఉన్నాయని యాత్ర దృష్టికి తీసుకురావడం జరిగిందని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన కెజి టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు .సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ సోమవారం రోజున జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ నాయకులు ఆదిత్య అభిషేక్ వేణు రామ్ చరణ్ సాయి చరణ్ నాగరాజ్ ప్రవీణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



చిగురుమామిడి, ఆగస్టు 19 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను, చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకునేందుకు అద్దం పట్టేదిగా ఫోటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వెయ్యి మాటల భావాన్ని చూపెట్టేది ఒక ఫోటో మాత్రమేనని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని, నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోని స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ మండల యూనియన్ అధ్యక్షులు పేనుకుల సురేష్,సలహాదారులు మంచికట్ల కనకయ్య,బరిగేల సదానందం, చీమల నాగరాజు, జీడీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ అవసరం

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి



కొత్తపల్లి, ఆగస్టు 19 (మనం న్యూస్)ః నేటి కాలంలో ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో కళకు వన్నెతెచ్చే విధంగా విద్యార్థుల కేరింతల మధ్య 'అల్ఫోర్స్ ఎన్లైవన్-2023' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి పెంచాలని, వాటి పట్ల తగిన సమాచారం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తితో పాటు పట్టు ఉండాలన్నారు. మన దేశచరిత్ర ప్రత్యేకంగా మన తెలంగాణ రాష్ట్రం విభిన్న కళలకు విశిష్టమైందని, మనరాష్ట్రంలో ఉన్న కళలు, సంప్రదాయాలు ఇతర రాష్ట్రాలతో పాటు యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. తాము విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పాటవ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న కళలను వెలికి తీయడంలో సఫలీకృతులమవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయడమే కాకుండా ఘనవిజయాలను సాధించాలని కోరారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉత్తమంగా సమాజంలో ఉండాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.



# ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలి

## కరీంనగర్ కలెక్టర్ బి. గోపి




కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (మనం న్యూస్)ః జిల్లా వ్యాప్తంగా ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధరణి, గృహలక్ష్మీ, జి.ఓ 59 తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణిలో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, టైటిల్, పాస్ బుక్, ఫిజికల్ గా ఉంటున్నారా, రిజిస్ట్రేషన్ తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ధరణిలో వచ్చే దరఖాస్తులను ప్రతిరోజ పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహలక్ష్మీ పథకంలో ఇప్పటి వరకు జిల్లాలో 36వేల123 దరఖాస్తులను స్వీకరించగా 19వేల28 దరఖాస్తులు వెరిఫికేషన్ పూర్తిచేసి 10వేల414 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. లబ్దిదారు ఆధార్ నెంబర్ వివరాలు సరిగా ఉండాలని, ఆహారభద్రత, ఓటరు ఐడి కలిగి ఉన్న చోట స్వంత స్థలం కలిగి ఉండాలని, బ్యాంకు అకౌంట్, మొబైల్ నెంబరు మొదలగు అంశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించాలన్నారు. జిఓ 59 కింద వచ్చిన ధరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దళితబందు పథకాన్ని ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా అధికారులకు శుభాకాంక్షలను తెలియజేశారు. రెండవ విడత దరఖాస్తులపై చర్యలు తీసుకోవడంలో అలస్యం జరగకుండా చూడాలని, దళితబందు ద్వారా గ్రౌడింగ్ చేసుకునే యూనిట్ ను పూర్తిస్థాయిలో లబ్దిదారుడు సద్వినియోగం చేసుకునేలా అవగాహన అవసరమైన శిక్షను అందించేలా చూడాలని, డిమాండ్, సప్లై ఉండే యూనిట్లను లబ్దిదారులకు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, క్లస్టర్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

---

### గ్రామ పంచాయతీ కార్యదర్శులకు

## అభినందించిన ఎంపిపి రమణారెడ్డి



ఇల్లంతకుంట, ఆగస్టు 19 (మనం న్యూస్)ః మండలంలోని ఆరెపల్లి, ఇల్లంతకుంట, తిప్పాపూర్ , జవార్ పేట్ ,జంగంరెడ్డిపల్లి, కందికట్కూర్, తెఌగువానిపల్లె గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజ్ అయిన సందర్భంగా ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీర్జా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ, సూపరింటెండెంట్ వినోద్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సూర్య, పంచాయితీ కార్యదర్శులు సంతోష్, వరుణ్, వీణారాణి, ప్రియాంక, నరేందర్ రెడ్డి, కడగండ్ల తిరుపతి, అశోక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే పిడి యాక్టు కేసులు నమోదు చేస్తాం

### కరీంనగర్ టౌన్ ఎసిపి నరేందర్



కరీంనగర్ క్రైం, ఆగస్టు 19 (మనం న్యూస్)ఃరౌడీషీట్లు తెరవబడ్డ వ్యక్తులు తిరిగి నేరాలకు పాల్పడితే పిడి యాక్టు కేసులు నమోదు చేస్తామని కరీంనగర్ టౌన్ ఎసిపి జి.నరేందర్ హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో మెదిలిన రౌడీషీటర్లపై షీట్లు రద్దు చేస్తామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం నగరంలోని రౌడీ షీటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి ప్రవర్తన కలిగి సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. రౌడీషీటర్లపై పోలీసుల నిఘా నిత్యం ఉంటుందని, సత్ప్రవర్తనతో మెదిలే వారి షీట్లను క్లోజు చేయడంతోపాటు తిరిగి నేరాలకు పాల్పడే వారిపట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన బండి సంజయ్



కరీంనగర్, ఆగస్టు 19 (మనం న్యూస్)ః స్థానిక 58వ డివిజన్ జ్యోతి నగర్‌లోని కేడిఆర్ పార్క్ శివాలయం వద్ద పది లక్షల రూపాయల ఎంపి నిధులతో చేపట్టనున్న గ్రంథాలయ నిర్మాణ పనులను కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముందు ఎంపీ బండి సంజయ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ, నగర పాలక సంస్థ కమిషనర్ సేవ ఇస్లావత్, ఈఈ మహేందర్, డి ఈ వెంకటేశ్వర్లు , ఏఈ చైతన్య, బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, బిజెపి కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, బండ సుమా రమణారెడ్డి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.